సమాచారం

ముగ్గురికి పాజిటివ్

పటాన్‌చెరుటౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 18 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా, అందులో ముగ్గురికి పాజిటివ్ వచ్చినట్టు టెస్టుల నిర్వాహకులు మనోహర్ తెలిపారు.

రైల్వే సమాచారం

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వేస్టేషన్ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్, ఫలక్‌నామాలకు వెళ్ళే ఎంఎంటీఎస్ రైళ్ళ వేళలు..

నాంపల్లి వైపు వెళ్ళే ఎంఎంటీఎస్ రైళ్ళు: ఉదయం: 6:40, 7:40, 8:10, 9:15, 10:15, 11:10 , 11:55

మధ్యాహ్నం: 12:50, 13:20, 14:25, 15:20

సాయంత్రం: 16:10, 17:55

రాత్రి : 18:55, 20:05, 21:25

సికింద్రాబాద్ వరకు: రాత్రి 22:50, 23:25

ఫలక్‌నామా వైపు: ఉదయం: 5:50, 6:30, 6:50, 8:25, 9:05, 9:31, 10:05, 11:20, 11:40.

మధ్యాహ్నం: 12:40, 13:25, 14:40, 14:55, 15:10

సాయంత్రం: 16:35, 17:10, 17:30, 18:00,18:35

రాత్రి: 19:10, 19:55, 21:00, 21.15, 21:45.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్: ఓల్డ్ ముంబాయి రోడ్డు ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు లింగంపల్లి చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా చందానగర్ మెయిన్ రోడ్డు, బీహెచ్ఇఎల్ ఏరియా, వేముకుంట, ఓల్డ్ ముంబాయి రోడ్డు అదే విధంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సురక్ష ఎన్‌క్లేవ్, రాజేందర్‌రెడ్డి కాలనీ, శుభోదయ కాలనీ, సత్య ఎన్‌క్లేవ్ కాలనీల్లో విద్యుత్ ఉండదని తెలిపారు. దీనికి విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

క్లుప్తంగా

దుస్తుల పంపిణీ



ఆదిత్యనగర్‌లో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

రాయదుర్గం: రంజాన్ పర్వదినం ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్ ఆదిత్యనగర్‌కాలనీలో సెయింట్ ఐసాక్ పాఠశాలలో 'దావత్ ఏ ఇఫ్తార్' కార్యక్రమంలో కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఐసాక్ లాజరస్, ఖమర్ జహాన్‌ఐసాక్, మునఫ్‌ఖాన్, ఖాజా, షేక్ ఖాజా, అంకారావు, రాములుయాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

నల్లగండ్లలో ఐస్‌క్రీం స్టోర్ ప్రారంభం

శేరిలింగంపల్లి: డుమాంట్ కాఫీ మీట్స్ ఐస్ క్రీమ్ స్టోర్‌లో శుక్రవారం బుల్లితెర నటులు సందడి చేశారు. శేరిలింగంపల్లిలోని నల్లగండ్లలో ఈ స్టోర్‌ను నటులు సుహాసిని, అంబటి అర్జున్‌లు నిర్వాహకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డుమాంట్ స్టోర్ ఫౌండర్ వివేక్, ఫ్రాంచైజీ నిర్వాహకులు పి.బంగారురాజు, పి. సుధీర్‌లు మాట్లాడుతూ డుమాంట్ అంటే రుచి, తాజాదనం అని తెలిపారు. 50 రకాల రుచులు, నాణ్యతతో తయారు చేయబడ్డాయన్నారు. త్వరలో మరిన్ని అవుట్‌లెట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

నేడు బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

నిజాంపేట్: నిజాంపేట్ మేయర్ కొలన్ నీలా రెడ్డి అధ్యక్షతన శనివారం ప్రగతినగర్‌లోని శ్రీకృష్ణ గార్డెన్స్‌లో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన ఇంఛార్జి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ లు హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, అనుబంధ కమిటీల సభ్యులు హాజరు కావాలని మేయర్ ఓ ప్రకటనలో కోరారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, నాయకులు



రాయదుర్గంలో.. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి స్థానిక నాయకులు



చందానగర్‌లో.. కార్పొరేటర్ మంజులారెడ్డి, స్థానిక నాయకులు

డా.అంబేడ్కర్‌కు ఘన నివాళి

శేరిలింగంపల్లిజోన్ బృందం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, మాదాపూర్, హఫీజ్‌పేట్ డివిజన్లలోని కాలనీలు, బస్తీలలో డా.అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాలు, ఇతర సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



చందానగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, నాయకులు

గౌలిదొడ్డిలో విగ్రహావిష్కరణ.. పాల్గొన్న గద్దర్, ఎమ్మెల్యే గాంధీ

గౌలిదొడ్డి డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా.అంబేడ్కర్, బడుగుల నేత జ్యోతిరావుపూలే, డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధనౌక గద్దర్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ సురేష్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దర్ పాడిన పాటలు హోరెత్తించాయి.

బలహీనవర్గాల ఆశాజ్యోతి

పటాన్‌చెరు: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ఆనంద్‌నగర్ కాలనీ, మండల పరిధిలోని ఐలాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాలను స్థానిక ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల సమక్షంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఐలాపూర్ సర్పంచ్ మల్లేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



గౌలిదొడ్డిలో.. గద్దర్, ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, గౌలిదొడ్డివాసులు



శేరిలింగంపల్లిలో.. బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ తదితరులు



కొండాపూర్ డివిజన్‌లో ..బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి రఘునాథ్‌యాదవ్, బీజేపీ నాయకులు



నల్లగండ్లలో.. మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, నాయకులు

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన మనోహర్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: మాజీ ఎమ్మెల్యే నర్సింహారెడ్డి కుమారుడు పటాన్‌చెరు శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మనోహర్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డిని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి తనను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారని, ఈ విషయం త్వరలో ప్రకటిస్తానన్నారు. రేవంత్‌ను కలిసినవారిలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అమర్‌సేన్‌రెడ్డి, ధీరజ్‌రెడ్డి, ఆదిత్యరెడ్డి, శ్రీరామ్, సిద్దార్థ తదితరులు ఉన్నారు.

హెచ్‌సీయూలో క్లీనప్ డ్రైవ్



కార్యక్రమంలో ప్రోవీసీ సర్రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు, విద్యార్థులు

రాయదుర్గం: సొంత క్యాంపస్‌ను శుభ్రం చేసుకోవాలని హెచ్‌సీయూ ప్రో వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్ఎస్ సర్రాజు హెచ్‌సీయూ విద్యార్థులకు సూచించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో పార్కు క్లీనప్ డ్రైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో క్లీనప్‌డ్రైవ్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్యాంపస్ పరిసరాలలో మార్పులు తీసుకొచ్చే బాధ్యతను తీసుకోవాలన్నారు. విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పార్కులో వ్యర్థాలు, చెత్తాచెదారంను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బీంసింగ్, రాణిరత్నప్రభ, అరుణ, స్టూడెంట్ కోఆర్డినేటర్లు సాయి, అనురాగ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

సజావుగా పదోతరగతి మూల్యాంకనం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని జ్యోతి విద్యాలయ పాఠశాలలో 10వ తరగతి మూల్యాంకనం ప్రశాంతంగా కొనసాగుతోంది. శుక్రవారం కేంద్రంలో జిల్లా విద్యాధికారిణి విజయ, అసిస్టెంట్ క్యాంప్ అధికారి లింబాజీలు మాట్లాడుతూ ఒక్కో సబ్జెక్టుకు 100నుంచి 200 మంది ఏఈలను కేటాయించామన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మూల్యాంకనం కొనసాగుతుందన్నారు. ఈ నెల 21తేదీన ఈ ప్రక్రియ పూర్తవుతుందని, 1500మంది ఉపాధ్యాయులు పాల్గొంటున్నారన్నారు. సమావేశంలో ఎంఈఓలు జెమినీకుమారి, రాథోడ్, స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

'హై లైఫ్' అదిరింది

మాదాపూర్: అరుదైన ఆభరణాలు నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో శుక్రవారం హైలైఫ్ జ్యూవెల్ ఎగ్జిబిషన్‌ను సినీనటి నిత్యా నరేశ్ నిర్వాహకుడు డొమినిక్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలకు ప్రముఖ డిజైనర్లు రూపొందించిన జువెలరీ ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఎగ్జిబిషన్‌లో టాప్ జ్యూలరీ బ్రాండ్స్, దేశం నలుమూలల నుంచి సేకరించిన జ్యూలరీ డిజైన్స్ మాస్టర్ పీస్‌లు, ప్రీమియం జువెలరీ అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు డిజైనర్లు, మోడల్స్ పాల్గొన్నారు.



హైలైఫ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన సినీ నటి నిత్యా నరేశ్

ఎన్టీఆర్ కాలనీలో 'గడపగడపకూ బీజేపీ'



ఎన్టీఆర్‌కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, నాయకులు రవికుమార్‌యాదవ్ తదితరులు

రాయదుర్గం: గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్‌కాలనీలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్‌తో కలిసి ఎన్టీఆర్‌కాలనీలో పర్యటించారు. ఎన్టీఆర్‌కాలనీవాసులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్టీఆర్ కాలనీపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు రాధాకృష్ణయాదవ్, ఎల్లేష్, నాయకులు రమేష్, విఠల్, రమణ, శివ, హన్మంతు నాయక్, గణేష్ ముదిరాజ్, నర్సింహ్మా, రాము తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలిస్తూ.. అభివృద్ధి వివరిస్తూ..

కూకట్‌పల్లి: సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం కూకట్‌పల్లి డివిజన్‌లో 'పల్లెపల్లెకు ఓబీసీ... ఇంటింటికీ బీజేపీ'కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల్లో సాధించిన విజయాలు, ఓబీసీల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను తెలిపే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చిందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేవలం ముగ్గురు ఓబీసీలకు మాత్రమే చోటు కల్పించారని గుర్తుచేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న మాధవరం కాంతారావు

అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణ

జిన్నారం(పటాన్‌చెరు): పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని బీఆర్ఎస్ నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు అన్నారు. మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో నీలం మధు తన సొంత నిధులతో ఏర్పాటు చేయించిన అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో గాయకులు మధుప్రియ, మానుకోట ప్రసాద్, సందీప్‌గౌడ్ పాడిన పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు, రాళ్లకత్వ సర్పంచ్ రమ, నాయకులు పాల్గొన్నారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి



అగ్నిమాపక వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని, ప్రజలు, పరిశ్రమల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్టేషన్ ఫైర్‌ఆఫీసర్ జన్యానాయక్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫైర్‌స్టేషన్‌లో..

పటాన్‌చెరు ఫైర్‌స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జన్యానాయక్ హాజరయ్యారు. పరేడ్ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల కరపత్రం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా జన్యానాయక్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు వారోత్సవాలు జరుగుతాయని, ఇందులో భాగంగా ప్రతీ రోజు పట్టణాలు, గ్రామాల్లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తామన్నారు.

మినరల్.. జనరల్

- శుద్ధి చేయకుండానే నీటి సరఫరా
- కనీస ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు



చందానగర్‌లో వాటర్‌ప్లాంట్

మియాపూర్: పలు వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ఫిల్టర్ నీరు పేరిట మోసం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కనీసం నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెరువు పక్కన బోర్లు వేసి వాటర్ దందా చేస్తున్నారు. కాగా చెరువుల్లో కలుషిత నీరు చేరే అవకాశం ఉంది. ఈ క్రమంలో నాణ్యత పాటించకుండా నీటిని సరఫరా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ముందుగా ఐసీఐ ధృవీకరణ పొందాలి. కానీ ధృవీకరణ పత్రాలు, అనుమతులు లేకుండా కనీస ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్లపై అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువడుతున్నాయి. దీంతో చందానగర్, మియాపూర్ ప్రాంతాలలో నిర్వహించే మినరల్ వాటర్‌ప్లాంట్ల యజమానులు ఆడింది ఆట పాడింది పాటగా మారిందని స్థానికులు విమర్శిస్తున్నారు.

- మియాపూర్, చందానగర్ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో మినరల్ వాటర్ పేరిట క్యాన్లలో మామూలు నీటిని నింపుతున్నారు.
- ఈ ప్లాంట్‌లన్నీ ఎక్కువగా చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో బోర్లు వేసి అక్కడే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి నీరు సరఫరా చేస్తున్నారు.
- నీటి స్వచ్ఛతను లెక్కించే పరికరాలు లేకుండా మామూలు నీటిని క్యాన్లు, ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు.
- మియాపూర్, చందానగర్ పరిధిలో సుమారు 12 ప్లాంట్లు ఉన్నాయి. వీటికి ఐసీఎంఆర్ మార్క్ లేకుండా నీటి వ్యాపారం చేస్తున్నా సంబంధిత అధికారులు ఇప్పటి వరకు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు.
- వాటర్ ప్లాంట్‌లలో వాడే పరికరాలు నాసిరకం కావడంతో బాటు వాటర్ బాటిళ్లను సరిగా శుభ్రపరచకపోవడంతో ఫంగస్ చేరి రోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు
- ఒక్కొక్క బాటిల్‌కు రూ.25 నుండి రూ.35 వరకు వసూలు చేస్తున్నారు.
- మియాపూర్, చందానగర్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ప్లాంట్‌లకు ఎలాంటి అనుమతులు లేవని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదని తనిఖీలు చేపట్టాలని జనం కోరుతున్నారు.
- అనుమతులు లేని, నాణ్యత పాటించని వాటర్ ప్లాంట్లపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225455
9912225462